ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్
8
కబ్జాకు గురవుతున్న మోత్కులకుంట

రంజాన్ వేళలు

ఇఫ్తార్	6:26	ఆదివారం
సహర్	4:47	సోమవారం



స్వశక్తి సంఘాలకు నిరాశ

- కంటి తుడుపుగా వడ్డీ విడుదల
- కొత్త సర్కారు బకాయిలే..
- పాత బకాయిలపై అయోమయం
- నాలుగేళ్లుగా ఎదురుచూపులు
- వడ్డీ రాయితీకి నిరీక్షణ తప్పదా?

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

స్వశక్తి సంఘాల బలోపేతానికి దోహద పడే రుణాల మాట ఎలా ఉన్నా వడ్డీకోసం మహిళలు ఎదురు చూస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో వడ్డీ కోసం నాలుగేళ్లు మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరిగారు. తర్వాత కొత్త ప్రభుత్వం బకాయిలు విడుదల చేస్తుందని స్వశక్తి సంఘాల మహిళలు ఆశగా ఎదురు చూశారు. కొత్త ప్రభుత్వం కూడా మహిళా సంఘాలకు రుణాలు, వడ్డీ విడుదలపై ఆశలు కల్పించి నిరాశేపర్చింది. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ నుంచి మార్చి వరకు ఉన్న బకాయిలను మాత్రమే విడుదల చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 7802 మహిళా సంఘాలకు రూ.7.39 కోట్లు విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన మేసేజ్‌లు ముఖ్యమంత్రి పేరిట మహిళా సంఘాలకు వచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం ద్వారా వడ్డీలేని రుణాల పథకం కింద డిసెంబరు నుంచి మార్చి వరకు పొదుపు ఖాతాల్లో జమ చేశామని మేసేజ్‌లు వచ్చాయి. పాత బకాయిల సంగతి ఏమిటో అర్థం కాక మహిళా సంఘాలు అయోమయానికి గురవుతున్నాయి. కొత్త ప్రభుత్వం కూడా కంటి తుడుపుగా పార్లమెంట్ ఎన్నికల సమయంలో వడ్డీ రాయితీ విడుదల చేయడం మహిళా సంఘాలకు నిరాశే మిగిల్చింది.

● పాత బకాయిలు రూ.68.66 కోట్లు

మహిళల ఆర్థికాభివృద్ధికి పొదుపు సంఘాలు బాటలు వేసినా ప్రభుత్వం నుంచి రావాల్సిన వడ్డీరాయితీ కోసం సభ్యులకు నిరీక్షణ తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాం నుంచి ఇప్పటి ప్రభుత్వం వరకు వడ్డీరాయితీ విడుదల కాక నాలుగేళ్లు గడిచింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిపోతున్న క్రమంలో కొత్త ప్రభుత్వం డిసెంబరు నుంచి మార్చి వరకు మాత్రమే బకాయిలు విడుదల చేసింది. పాత బకాయిల జోలికి వెళ్లకపోవడంతో నిరీక్షణ తప్పదా? అని మహిళ సంఘాలు భావిస్తున్నాయి రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2020-21 నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వడ్డీ రాయితీ బకాయి రూ.68.66 కోట్లకు చేరుకుంది. జిల్లాలో 9963 స్వశక్తి సంఘాలు, 411 గ్రామ సంఘాలు, 12 మండల సంఘాలు, వీటికి అనుసంధానంగా జిల్లా సమాఖ్య కూడా పని చేస్తోంది. స్వశక్తి సంఘాల పరిధిలో 1,12,637 మంది సభ్యులు ఉన్నారు. వీరికి ప్రతీ సంవత్సరం కోట్లలో వడ్డీలేని రుణాలను అందిస్తూ జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ ముందజలో నిలుస్తోంది. స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీ అందించడంలో ఇబ్బందులు లేకపోయినా వడ్డీ రాయితీ మాత్రమే భారంగా మారింది. ఈ ఆర్థిక సంవత్సరం మినహాయించి 9755 స్వశక్తి సంఘాలకు రూ.68.66 కోట్లు వడ్డీ రాయితీ రావాల్సి ఉంది. 2020 -21 ఆర్థిక సంవత్సరంలో 9051 సంఘాలకు రూ 20.67 కోట్లు, రాయితీ రావాల్సి ఉండగా 2021- 22లో 9001 సంఘాలకు రూ 25.78 కోట్లు, 2022- 23 సంవత్సరంలో 9755 సంఘాలకు రూ 22.21 కోట్లు వడ్డీ రాయితీ రావాల్సి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వడ్డీ రాయితీ దాదాపు రూ.25 కోట్ల వరకు పెండింగ్‌లో ఉండే అవకాశం ఉంది. గత ప్రభుత్వం 2014-15నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 9070 సంఘాలకు రూ.41.85 కోట్ల వడ్డీ రాయితీని సంఘాల ఖాతాల్లో జమ చేసింది.

● ఫిబ్రవరి వరకు రూ.390.01 కోట్లు బ్యాంక్ లింకేజీ

జిల్లాలో బ్యాంక్ లింకేజీ ద్వారా 2023- 24 ఆర్థిక సంవత్సర లక్ష్యం 7630 సంఘాలకు రూ.443.11 కోట్లు రుణాలు అందించే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఫిబ్రవరి వరకు 3570 సంఘాలకు రూ.390.01 కోట్లు అందించారు. స్త్రీనిధి ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.63.09 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.32.43 కోట్లు అందించారు. స్త్రీనిధి రుణాల కింద ప్రభుత్వం రూ.12.25 కోట్లు వడ్డీరాయితీని స్వశక్తి సంఘాల ఖాతాల్లో జమ చేశారు.

డిసెంబరు 2023 నుంచి మార్చి 2024 వరకు విడుదలైన రాయితీ

మండలం	సంఘాలు	వచ్చిన రాయితీ (లక్షల్లో)
బోయినపల్లి	662	63.18
చందుర్తి	559	53.18
ఇల్లంతకుంట	878	94.03
గంభీరావుపేట	931	94.10
కోనరావుపేట	817	68.16
ముస్తాబాద్	898	75.55
రుద్రంగి	285	25.98
తంగళ్లపల్లి	853	82.52
వీర్నపల్లి	245	20.88
వేములవాడ	318	27.65
వేములవాడ రూరల్	407	37.75
ఎల్లారెడ్డిపేట	949	96.74
మొత్తం	7802	739.71

మండలాల వారీగా రావాల్సిన వడ్డీ రాయితీ బకాయిలు

మండలం	2020- 21	2021-22	2022-23	సంఘాలు	మొత్తం
బోయినపల్లి	178.99	209.51	177.39	792	575.89
చందుర్తి	131.73	185.57	161.73	712	479.03
ఇల్లంతకుంట	253.56	316.83	278.97	1145	849.36
గంభీరావుపేట	230.93	288.59	285.13	1191	804.65
కోనరావుపేట	152.69	229.63	178.60	1038	560.92
ముస్తాబాద్	276.82	301.01	247.12	1124	824.95
రుద్రంగి	58.91	66.92	68.40	368	194.23
తంగళ్లపల్లి	263.75	300.97	246.70	1145	811.42
వీర్నపల్లి	53.94	72.39	66.55	303	192.88
వేములవాడ	65.09	100.84	86.04	361	251.97
వేములవాడరూరల్	113.13	130.24	118.75	544	362.12
ఎల్లారెడ్డిపేట	277.73	375.63	305.80	1037	959.16
మొత్తం	2067.27	2578.13	2221.18	9755	6866.58

దేవాదాయ శాఖ కమిషనర్‌కు రాజన్న ప్రసాదం



ప్రసాదం అందజేస్తున్న ఆలయ ఈవో

వేములవాడ, మార్చి 23: రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హన్మంతరావుకు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు. దేవాదాయ శాఖ నూతన కమిషనర్‌గా నియామకమైన హనుమంతరావును ఆలయ కార్యనిర్వహణ అధికారి డి.కృష్ణప్రసాద్ శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం, ఈవో కృష్ణ ప్రసాద్ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఆలయ పర్యవేక్షకుడు నాగుల మహేష్, సీసీ ఎడ్ల శివ సాయి పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న పదోతరగతి పరీక్షలు

సిరిసిల్ల రూరల్, మార్చి 23: జిల్లాలో పదోతరగతి పరీక్షలు ప్రశాం తంగా కొనసాగుతున్నాయి. 35 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా శనివారం జరిగిన పరీక్షకు 6475 మంది విద్యార్థులకు 6470 మంది హాజరయ్యారు. కేవలం ఐదుగురు గైర్హాజర్యారు. ఆరుగురు ప్రైవేటు విద్యార్థులకు నలుగురు మాత్రమే పరీక్షకు హాజరైనట్లు జిల్లా విద్యాధికారి రమేష్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను డీఈవో పర్యవేక్షించారు.

లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఇల్లంతకుంట, మార్చి 23: మండలంలోని ముస్కానిపేటలో లక్ష్మీనర్సింహ్మా స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు కొనసాగే ఉత్సవాల్లో తొలిరోజు పుణ్యాహవచనం, అంకురార్పణ, విశ్వక్సేన ఆరాధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆలయంలో రైతుల పూజలు



ప్రత్యేక పూజల్లో రైతులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 23: చేతికి వచ్చిన పంటలను వడగళ్ల వాన నుంచి కాపాడాలని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో రైతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి, అభిషేకం తదితర కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం ముడుపు కట్టారు. అంజన్నా పంటను కాపాడాలన్నా.. అంటూ వేడుకున్నారు. కార్యక్రమంలో రైతులు నర్సింహారెడ్డి, ఎల్లారెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, గంగారెడ్డి, రాంరెడ్డి, రాజు, తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డి, పద్మారెడ్డి, బాల్‌రెడ్డి, సతీష్, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, చంద్రారెడ్డి, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, మార్చి 23:మండలంలోని బండపల్లిలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఆది శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు ముస్కు ముకుందరెడ్డి, కటకం మల్లేశం, గడ్డం లక్ష్మారెడ్డిరెడ్డి, ముస్కు పద్మ మల్లారెడ్డి, ఎండీ అజీమ్ తదితరులు ఉన్నారు.

కన్నుల పండువగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం





కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు, పూజలు నిర్వహిస్తున్న లక్ష్మీనరసింహారావు

చందుర్తి, మార్చి 23 : బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండలంలోని బండపల్లి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీకాంతులచారి ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రోచ్చరణల మధ్య వైభవంగా సాగింది. గడ్డం పద్మ- తిరుపతిరెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఎంపీపీ బైరగొని లావణ్య, జడ్పీటీసీ నాగం కుమార్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ పొద్దుపొడుపు లింగారెడ్డి, నాయకులు తోట ఆగయ్య, మ్యాకల ఎల్లయ్య, దప్పుల అశోక్, బైరగొని రమేష్, గడ్డం లక్ష్మారెడ్డి, కట్కం మల్లేశం, ఏనుగు లచ్చిరెడ్డి, న్యాత విజయ, ముస్కు పద్మ-మల్లారెడ్డి, లింగంపెల్లి కరుణాకర్, ధర్మపురి శ్రీనివాస్, మొకిడె శ్రీనివాస్, గడ్డం శ్రీనివాసరెడ్డి, కాసారాపు గంగాధర్, మల్యాల గంగనర్సయ్య, కొండ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా ఉపాధిహామీ ప్రజా వేదిక



సామాజిక తనిఖీ ప్రజా వేదికలో అధికారులు

చందుర్తి, మార్చి 23: చందుర్తి మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో శనివారం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను ఎన్నికల కోడ్ ఉండడంతో సాదాసీదాగా నిర్వహించారు. 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు రూ. 4 కోట్ల 68 లక్షల 26 వేల ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అధికారుల వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో వివరాలను వెల్లడించారు. 19 బృందాలతో 15 మార్చి నుంచి 22 తేదీ వరకు డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలు, వీఎస్ఏలు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. వీఆర్‌పీలు మాట్లాడుతూ పలు గ్రామాల్లో కూలీలు హాజరు పట్టికలో సంతకాలు పెట్టకుండానే పేమెంట్ చేశారన్నారు. పనుల్లో జరిగిన అక్రమాలపై సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది నుంచి రూ.9957 రికవరీ చేయాలని ఆదేశించడంతో పాటు రూ.7000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో శేషాద్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ రామారావు, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రదీప్, బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రవీందర్, ఏపీవో రాజయ్య, అంబడ్స్ మెన్ రాఖేష్, ఎస్ఆర్‌పీలు మహే శ్వర్, మహేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ముసుగు తొలిగేనా?



కనగర్తిలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి వేసిన ముసుగు

కోనరావుపేట, మార్చి 23 : కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మహనీయుడి విగ్రహం ముసుకు తొలగడం లేదు. కోనరావుపేట మండలం కనగర్తి ప్రధాన కూడలిలో 15 సంవత్సరాల క్రితం అల్లూరి సీతా రామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముసుగు వేశారు. ప్రారంభోత్సవానికి ఎవరూ ముందుకు రావడం లేదు. పాలకులు మారినా ముసుకు తొలగడం లేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించాలని, పోరాట యోధుడు అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి ముసుగు తొలగించి ఆవిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



బావిలో పూడిక తీయిస్తున్న రైతులు

అడుగంటుతున్న భూగర్భ జలాలు

రుద్రంగి మార్చి 23: రుద్రంగి మండలంలోని అన్ని గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. వ్యవసాయ బావులు, బోర్లపై ఆధారపడి రైతులు వరి సాగు చేశారు. ఏటా మార్చి చివరి వారంలో, ఏప్రిల్‌లో భూగర్భ జలాలు తగ్గుతాయి. ఈసారి ఫిబ్రవరి నుంచి అలాంటి పరిస్థితి తలెత్తడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఆశలతో వేసిన వరి నీళ్ల లేక ఎండిపోతోంది. పంటను కాపాడుకునేందుకు రైతులు వ్యవసాయ బావుల్లో పూడిక తీయిస్తున్నారు. ఇందు కోసం క్రేన్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని నల్లగుట్ట ప్రాంతంలో వ్యవసాయ బావుల్లో క్రేన్లతో బావుల పూడిక తీయిస్తున్నారు.

సమస్యలు పట్టించుకోరూ..



గంభీరావుపేటలో సీసీ రోడ్డుపై ప్రమాదకర గుంత



గంభీరావుపేటలో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు

గంభీరావుపేట, మార్చి 23:గంభీరావుపేట మండల కేంద్రంలో రోజు రోజుకు సమస్యలు తిష్టవేస్తున్నాయి. మండల కేంద్రంలో ఎల్లమ్మ వీధిలో మొన్న కురిసిన ఈదురు గాలులు, వడగళ్ల వర్షానికి రోడ్డుపై విరిగి పడిన చెట్టును పక్కకు తీయకపోవడంతో అటువైపు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ మార్గం వెంట వాహనాలు నడిచే వీలు లేక వేరే మార్గం గుండా వెళ్తున్నారు. కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకపోవడంతో కాలనీ వాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానికి సమీపంలోనే సీసీ రోడ్డుపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఆదమరిస్తే గుంతలో పడి ప్రమాదానికి గురయ్యే అవకాశం లేకపోలేదు. ఈ గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

కొండగట్టు ఆలయ ఈవో సస్పెన్షన్


పి వెంకటేష్

మల్యాల, మార్చి 23: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం ఈవో పి వెంకటేష్ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు దేవాదాయ కమిషనర్ హన్మంతరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయంలో టెండర్ల సెక్షన్ అధికారి శ్రీనివాసచారి వ్యాపారుల తమ దుకాణాలు తదితర టెండర్లకు సంబంధించిన సుమారు రూ. 37.90 లక్షల మేర సొమ్ములను స్వాహా చేసినట్లు నెలరోజుల క్రితం తెలియడంతో అతన్ని సస్పెండ్ చేసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2023-24 సంవత్సరానికి గాను మొదట రూ.37.90లక్షలు దేవస్థానం ఖాతాలో జమ కాకపోవడంతో అధికారులు చర్యలు తీసుకోగా మరోసారి రూ.14.49లక్షలు కూడా వెలుగులోకి రావడంతో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి మంగళవారం విచారణ జరిపారు. ఇందులో భాగంగానే గత రెండు రోజుల క్రితం ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్‌తో పాటు సస్పెండ్‌కు గురి అయిన శ్రీనివాసచారికి అడిషనల్ మెమోలు జారీ చేశారు. కాగా ఏడీసీ విచారణ నేపథ్యంలో శనివారం ఈవోపై సస్పెన్షన్ వేటు వేశారు. ఉద్యోగి సొమ్ముల వినియోగంపై ఈవో నిర్లక్ష్యం, అలసత్వంగా పేర్కొంటూ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన స్థానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగించారు. మిగితా బాధ్యులపై కూడా త్వరలోనే చర్యలు ఉండే అవకాశం ఉంది.

సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా చూడండి


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వేములవాడ/ధర్మారం/ధర్మపురి, మార్చి 23: పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నాడు హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సాగునీటి కొరత కారణంగా వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాల పరిధిలో పంటలు ఎండిపోయే పరిస్థితి తలెత్తిందని, ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందజేసి పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరారు. అదేవిధంగా, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం తరపున చేయూతనందించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఆది శ్రీనివాస్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌కు ఫోన్ చేసి సాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి స్థానిక పరిస్థితులను వివరిస్తూ రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకుఈ మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలు వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌ను ఆదేశించారు. రైతుల సమస్యలను తెలియజేయగానే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

శాతవాహన వికల్ప ఓవరాల్ చాంపియన్‌గా 'అల్ఫోర్స్'



ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన అల్ఫోర్స్ మహిళా కళాశాల విద్యార్థులు

కరీంనగర్‌రూరల్, మార్చి 23: శాతవాహన యూనవర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేనేజ్‌మెంట్ మీట్ అరోహణ-2024 ఓవరాల్ చాంపియన్ షిప్‌ను అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కైవసం చేసుకుంది. కళాశాల ఆవరణలో శనివారం కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్‌రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అరోహణ-2024లో ఏడు అంశాలకు ఆరు అంశాలలో ప్రతిభ చాటి ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ బి విజయలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా కామదహనం

- రాజన్న సన్నిధిలో త్రిరాత్రి ఉత్సవాలు ప్రారంభం


కామదహనం నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ, మార్చి 23: వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రంలో శనివారం రాత్రి కామదహనం ఘనంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ నేతృత్వంలో అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ పడమర స్వాగత ద్వారం వెలుపల పిడకలను పేర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కామదహనం చేశారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజన్న సన్నిధిలో శివకల్యాణోత్సవాల ప్రారంభానికి ముందు నిర్వహించే త్రిరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయ అద్దాల మంటపంలో పార్వతీ రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీ అనంతపద్మనాభస్వామివారి వారల డోలోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన ఊయలల్లో ఉంచి డోలోత్సవం నిర్వహించడం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శని త్రయోదశి పూజలు

వేములవాడ, మార్చి 23: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి అనుబంధ ఆలయమైన స్వామి దేవాలయ ప్రాంగణంలోని నవగ్రహ ఆలయంలో శని త్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు. శనివారం త్రయోదశి కలిసి రావడంతో భక్తులు నవగ్రహ మంటపంలోని శనీశ్వరుడిని తైలంతో అభిషేకించడంతో పాటు నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ పూజలలో పాల్గొన్నారు.

అంజన్న సొమ్ములపై అలుసు

- కొండగట్టులో టెండర్ల సొమ్ముల దుర్వినియోగం
- నెల రోజుల క్రితం బయటపడ్డ రూ.37.90లక్షలు
- ఈవో సస్పెన్షన్- పలువురుకి మెమోల జారీ



మల్యాల, మార్చి 23: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో అక్రమాలు ఒక్కోక్కటి బయటకు వస్తున్నాయి. తీగ లాగితే డొంక కదిలినట్లు అధికారుల వ్యవహారాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవలే ఆలయంలో టెండర్ల సెక్షన్ అధికారి శ్రీనివాసచారి వ్యాపారుల తమ దుకాణాలు తదితర టెండర్లకు సంబంధించిన సొమ్ములను స్వాహ చేసినట్లు తెలియడంతో అతన్ని సస్పెండ్ చేయగా తాజాగా శనివారం ఈవో వెంకటేష్ కూడా సస్పెన్షన్‌కు గురయ్యారు. 2023-24 సంవత్సరానికిగానూ మొదట రూ. 37.90 లక్షలు దేవస్థానం ఖాతాలో జమ కాకపోవడంతో అధికారులు శ్రీనివాసాచారిపై చర్యలు తీసుకోగా మరోసారి రూ.14.49 లక్షలు కూడా వెలుగులోకి రావడంతో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి విచారణ జరిపారు. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్‌తో పాటు సస్పెండ్‌కు గురి అయిన శ్రీనివాసచారికి అడిషనల్ మెమోలు జారీ చేశారు. ఏడీసీ విచారణతో ఈవో నిర్లక్ష్యం బయటపడడంతో అతడినీ సస్పెండ్ చేశారు. త్వరలోనే మిగితా బాద్యులందరీపై దేవాదాయశాఖ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

● ఆడిట్ అభ్యంతరాలపైనా నిర్లక్ష్యం..

కొండగట్టులో అక్రమాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకునే వారే లేక పోవడంతో లక్షల్లో అంజన్న సొమ్ములు దుర్వినియోగానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. పది సంవత్సరాలుగా ఆడిట్ అధికారులు ఇచ్చే నివేదికలపై చర్యలు ఉండడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2007-18 కాలంలో దాదాపు రూ.14 కోట్లకు సంబంధించి ఆడిట్ అధికారులు పలు అభ్యంతరాలు తెలుపగా రెండు కోట్ల వరకు అవకతవకలు జరిగినట్లు అందులో దాదాపు రూ.13లక్షలు అప్పటి అధికారులు చెల్లించినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఆడిట్ అధికారులు ప్రతి ఏటా అభ్యంతరాలు తెలుపడం, వాటిని పట్టించుకోకపోవడంతోనే అక్రమాలు కొనసాగుతన్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

● రిజిష్టర్లను తీసుకెళ్లిన ఏడీసీ..

కొండగట్టులో ఇటీవల జరిగిన రూ.37.90లక్షల దుర్వినియోగంపై విచారణకు వచ్చిన దేవాదాయ శాఖ ఏడీసీ జ్యోతి మరింత లోతైన విచారణ కోసం 2018 నుంచి గల వివిధ ముఖ్యమైన రిజిష్టర్లు, క్యాష్‌బుక్, డీసీబీ, ఆడిట్ అధికారులు ఇచ్చిన నివేదికలు తీసుకెళ్లగా అక్కడ విచారణ జరుపుతుండడంతో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో దేవస్థానం అధికారుల్లో వణుకు మొదలైంది. అయితే పలు బ్యాంక్ స్టేట్‌మెంట్లు పంపించాలని కోరగా ఇప్పటి వరకు అధికారులు పంపినట్లు సమాచారం.

ప్రస్తుతం రూ.52.39 లక్షల దుర్వినియోగ వ్యవహారంలో ఈవో సస్పెండ్‌కు గురి కాగ మిగితా అధికారులపై త్వరలోనే చర్యలకు ఉపక్రమిస్తున్న నేపథ్యంలో 2018-19 సంవత్సరానికిగాను మరో రూ.17.61 లక్షలు కూడా బ్యాంక్ ఖాతాలో జమ చేయనట్లు చర్చించుకుంటున్నారు. అయితే బ్యాంక్ ఖాతాల వివరాలు పరిశీలించకుండా జమ చేయనట్లు పేర్కొనడం సరికాదని ఈ సందర్భంగా అధికారులు కొట్టి పారేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు పదేళ్ల కాలంగా ఇక్కడి ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక అధికారి నేతృత్వంలో విచారణ జరపాలనే డిమాండ్లు వెల్లువెతుతున్నాయి.

ముగిసిన టాస్క్ శిక్షణ

గణేశ్‌నగర్, మార్చి 23: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) వారి సహకారంతో డెటాబేస్, ఎస్‌క్యుఎల్ పైన ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీలక్ష్మి తెలిపారు. టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ శోభారాణి, ట్రైనర్ బి స్వప్న పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 23: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విదిశలో ఈ నెల 23 నుంచి 27 వరకు జరగనున్న జాతీయస్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా పైడిపల్లిలో ఈ నెల 8 నుంచి 10వరకు జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభ చాటిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు బి సాయికృష్ణ, ఎం చంద్రదీప్, ఎం చంటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బాసరవేని లక్ష్మణ్ తెలిపారు. క్రీడాకారులను డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసర్ల ఆనంద్‌కుమార్, రమణరావు, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం సంయుక్త కార్యదర్శి ఎన్ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేశ్ అభినందించారు.

భజన పోటీల్లో ప్రథమ బహుమతి

చొప్పదండి, మార్చి 23: శంకరపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి భజన పోటీల్లో చొప్పదండికి చెందిన శ్రీ హనుమాన్ భజన మండలికి ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 32 భజన బృందాలు పోటీలో పాల్గొనగా శ్రీహనుమాన్ భజన మండలి సభ్యులు ప్రథమ స్థానంలో నిలిచి రూ.10,000ల నగదు బహుమతిని అందుకున్నారు. చొప్పదండికి చెందిన చీకట్ల లచ్చయ్య ఉత్తమ గాయకుడిగా ఎంపికై రూ.1,016 నగదు బహుమతి అందుకున్నారు. పోటీల్లో చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, పిట్టల రఘుమోహన్, దండే కొమురయ్య పాల్గొన్నారు.

బాలికలపై అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

- ఒక్కో కేసులో రూ. 5వేల చొప్పున జరిమానా - బాధితులకు మూడు లక్షల చొప్పున పరిహారం

జగిత్యాల, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ముగ్గురు బాలికలపై అత్యాచారం చేసిన నిందితుడికి ఒక్కో కేసులో 20 ఏళ్ల చొప్పున జైలు శిక్షతో పాటు ఒక్కో కేసులో రూ. 5 వేల చొప్పున జరిమానాతో పాటు ఒక్కో బాధితురాలికి రూ. మూడు లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని జగిత్యాల కోర్టు న్యాయాధికారి నీలిమ శనివారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ అనే వ్యక్తి గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. నిత్యావసర సరుకుల కోసం దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్‌గా చేసుకుని ట్రాప్ చేయడం ప్రవృత్తిగా మార్చుకున్నాడు. బాలికలకు మాయమాటలు చెబుతూ తన ఫోన్ ఇస్తూ గేమ్స్ అడుకునేలా చేసేవాడు. అనంతరం ఫోన్‌లో ఉన్న అశ్లీల వీడియోలను, చిత్రాలను చూపిస్తూ లైంగిక దాడికి పాల్పడేవాడు. బెదిరింపులకు పాల్పడుతూ బైక్‌పై ఎక్కించుకుని రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లి అఘాయిత్యాలకు పాల్పడేవాడు. భయ భ్రాంతులకు గురి చేసి విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడేవాడు. ఇలా ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడినట్లు, వికృత చేష్టలను గమనించిన ఓవ్యక్తి జరిగిన విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు సమాచారం అందించాడు.

దీంతో బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదీన గొల్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్సై శ్రీధర్ రెడ్డి విడివిడిగా కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ ప్రకాష్, సీఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాల త్రిపుర సుందరి కేసు వాదించగా కోర్టు డ్యూటీ అధికారులు సరైన సాక్ష్యులను కోర్టులో ప్రవేశ పెట్టారు. విచారణ చేపట్టిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో మూడు కేసులకు విడివిడిగా తీర్పు వెలువరించారు. ముద్దాయికి ఒక్కో కేసులో 20 సంవత్సరాల చొప్పున జైలు శిక్షతో పాటు ఒక్కో కేసులో ఐదు వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. బాధిత బాలికలు ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని శనివారం తీర్పు ఇచ్చారు.

ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్ష

భగత్‌నగర్, మార్చి 23: కరీంనగర్ జోన్ పరిధిలోని రీజినల్ మేనేజర్లు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లతో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి వినోద్‌కుమార్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజియన్‌లలో లాభనష్టాలు, రానున్న నూతన ఆర్థిక సంవత్సరంలో లాభాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా బస్‌స్టేషన్‌లలో పరిశుభ్రమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. మేడారం జాతరకు తగినన్ని బస్సులు నడిపించి విజయవంతం చేసినందుకు అభినందించారు.

ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్లు డిసాలమన్, వెంకన్న, జె శ్రీలత, జానీరెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కె సత్యనారాయణ, ఎస్ భూపతిరెడ్డి, ఎ విలాస్‌రెడ్డి, సుగుణాకర్, కె యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల దిగ్బంధానికి వ్యూహరచన

- గడ్చిరోలిలో మూడు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల సమావేశం

- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ వ్యూహం


మూడు సరిహద్దు రాష్ట్రాల సమావేశానికి హాజరైన పోలీస్ ఉన్నతాధికారులు

గోదావరిఖని, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ సరిహద్దులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మూడు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం ఏకముఖంగా మావోయిస్టులను కట్టడి చేయడం, వాళ్ల కదలికలను నియంత్రించడం, పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడం లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నారు. శనివారం గడ్చిరోలి ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. గడ్చిరోలి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ అంకిత్ గోయల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్(ఐజీ) ఎం శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టు కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై చర్చించారు. ప్రధానంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా పెంచాలని, సంబంధిత సమాచారాన్ని మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత పోలీసులు పరస్పరం చేరవేసుకోవాలని నిర్ణయించారు. తద్వారా మావోయిస్టులను కట్టడి చేయడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశం, నిష్క్రమణ మార్గాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీ తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌బీడబ్ల్యూ వారెంట్ల విషయంలో, నేరాల కట్టడి, కేసుల విషయంలో కూడా ఒకరికొకరు సహకరించుకోవాలని చర్చించారు. ఈ సమావేశంలో పోలీస్ ఉన్నతాధికారులు సీఆర్‌పీఎఫ్ డీఐజీ(ఆపరేషన్) జగదీష్ ఎన్ మీన, గడ్చిరోలి ఎస్పీ నీలోత్పల్, ఐపీఎస్ అధికారులు నిఖిల్ పింగ్లే, ఎస్పీ గోండియా, కిరణ్ కరే, ఎస్పీ భూపాలపల్లి కిరణ్‌ఖారే, ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్‌కుమార్, డీసీపీ(మంచిర్యాల) అశోక్‌కుమార్, ఏడీఎస్పీ గడ్చిరోలి(అడ్మిన్) కుమార్ చింత, అదనపు ఎస్పీ(ఆపరేషన్) యతీష్‌దేశ్‌ముఖ్, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నృసింహుడి సన్నిధిలో భక్త జన సందడి



లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు, వేంకటేశ్వర స్వామి వారల సేవ ఊరేగింపులో పాల్గొన్న అతిథులు

ధర్మపురి, మార్చి 23: ధర్మపురి క్షేత్రంలో భక్త జనం సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తుల సంఖ్య శనివారం అధికమయ్యింది. ఉదయం నుంచే భక్తులు గోదావరిలో స్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు, సేవా సంస్థ సభ్యులు క్యూలైన్లు వద్ద తాగునీటిని అందించారు. తొక్కిసలాట జరగకుండా జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో సీఐ రాంనర్సింహరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడో రోజు ఆలయానికి రూ 6,99,038 ఆదాయం లభించింది. ఇందులో వివిధ రకాల పూజల టిక్కెట్లు విక్రయించగా రూ 2,51,902 ప్రసాదాలు విక్రయించగా 3,66,900 లభించాయి. అలాగే అన్నదానం కోసం రూ. 80,236 భక్తులు, దాతలు విరాళాలు సమర్పించారు.

● వేంకటేశ్వరస్వామి వారల సేవ ఊరేగింపు

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాత్రి వేంకటేశ్వర స్వామి వారల సేవలను అశ్వ వాహనంపై ఊరేగించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు లక్ష్మీనృసింహ స్వామి, అనుబంధ ఆలయాల్లో ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, అర్చకులు, నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం పక్షాన ఆరు వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య, నిత్యాన్న సత్రం కోశాధికారులు రంగ శంకరయ్య, జక్కు రవీందర్ పాల్గొన్నారు.

● బ్రహ్మోత్సవాల్లో నేడు..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 24 న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మ పుష్కరిణిలో పాత నారసింహస్వామి తెప్పోత్సవం, డోలోత్సవం ఉంటుంది. శేషప్ప కళా వేదికపై రాత్రి నృత్య ప్రదర్శన, భక్తి సంగీత విభావరి, హరికథ కాలక్షేపం ఉంటుందని ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు.

80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

గన్నేరువరం, మార్చి 23: మండలంలోని ఖాసింపేట గ్రామశివారు నుంచి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. రెవెన్యూ అధికారులతో కలిసి వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తాండ్ర నరేష్ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

జమ్మికుంట రూరల్, మార్చి 23: జమ్మికుంట పట్టణంలోని రిలియన్స్ పెట్రోల్ పంపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు శనివారం గాయాలపాలయ్యారు. ఎంగేటి సంపత్ అనే యువకుడు తన స్నేహితుడు ఎం శరత్‌తో కలిసి ద్విచక్రవాహనంపై జమ్మికుంట వైపు వస్తున్నారు. అదే సమయంలో తనుగుల గ్రామానికి చెందిన తిరుపతి అటువైపుగా ద్విచక్రవాహనంపై వచ్చాడు. రిలియన్స్ పెట్రోల్ పంపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో సంపత్, శరత్‌లకు గాయాలయ్యాయి. తిరుపతి అనే వ్యక్తి అజాగ్రత్తగా నడిపి తమ కుమారుడి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడని బాధితుడి తండ్రి మదనయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో తిరుపతిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల క్రైం, మార్చి 24: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లాలో వారం రోజులుగా పలువురు సైబర్ నేరస్థుల వలలో చిక్కి రూ. 5.03లక్షలు మోసపోయారని ఎస్పీ తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. వేములవాడ పట్టణంలో స్టాక్ మార్కెట్ పేరుతో ఓ బాధితుడికి ట్రేడింగ్ యాప్‌లో ఇన్వెస్ట్ చేయాలని చెప్పగా వెంటనే రూ. 2.77లక్షలు పంపి మోసపోయాడన్నారు. ఇదే విధంగా సిరిసిల్ల పట్టణంలో ఓ బాధితుడు సోషల్‌మీడియాలో పెన్సిల్ ప్యాకింగ్‌లో పార్ట్‌టైం జాబ్ ఆడ్‌చూసి వెంటనే నమ్మి రూ. 15వేలు పంపి మోసపోయాడన్నారు. మరో వైపు సిరిసిల్లలో ఓ బాధితుడికి క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని గుర్తుతెలియని వ్యక్తి నుంచి కాల్ చేసి చెప్పగా ఓటీపీ షేర్ చేయడంతో సైబర్ నేరగాళ్ల ఖాతా నుంచి రూ. 1.70లక్షలు కొల్లగొట్టారని ఆయన తెలిపారు. ఇల్లంతకుంట మండల పరిధిలో ఓ బాధితుడు పార్ట్‌టైం జాబ్ కోసం వెతుకుతుండగా వాట్సాప్‌కు మెసెజ్ రావడంతో స్పందించి టాస్క్ పేరుతో కొంత పెట్టుబడి పెట్టాలని చెప్పగా వెంటనే 41వేల రూపాయలు పంపి మోసపోయాడన్నారు. సైబర్ నేరగాళ్ల ఆశ, భయం అనే రెండు అంశాల మీద అమాయక ప్రజలు మోసపోతున్నారన్నారు. ఆన్‌లైన్ యాప్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని, సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రజలు ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే హెల్ప్‌లైన్ 1930కి, డయల్ 100కు కాల్‌చేసి తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఆల్‌ఇండియా పోలీస్‌మీట్‌లో కరీంనగర్‌కు కాంస్య పతకం


హెడ్‌కానిస్టేబుల్ సత్యంను అభినందిస్తున్న సీపీ

కరీంనగర్ క్రైం, మార్చి 23: హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బాడ్మింటన్ అకాడమీలో జరిగిన 16వ ఆల్‌ఇండియా పోలీస్‌మీట్‌లో కరీంనగర్ కమిషనరేట్‌లో కోర్టు డ్యూటీ నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మచ్చ సత్యం కాంస్య పతకం సాధించారు. 55 సంవత్సరాల విభాగంలో పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా సత్యంను శనివారం పోలీస్‌కమిషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు.

ఇసుక లారీ పట్టివేత

జమ్మికుంట రూరల్, మార్చి 23: జమ్మికుంట మండలం విలాసాగర్ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం పోలీస్‌లు పట్టుకున్నారు. ఆశోక్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

ఎలక్ట్రికల్ దుకాణం దగ్ధం

జగిత్యాలరూరల్, మార్చి 23: జగిత్యాల మండలంలోని ధరూర్ గ్రామంలో శ్రీరామ్ ఎలక్ట్రికల్, సానిటరీ దుకాణం షార్ట్‌సర్క్యూట్ సంభవించి దగ్ధమైంది. ధరూర్ గ్రామానికి చెందిన అజయ్ ధరూర్ గ్రామంలో ఎలక్ట్రికల్, సానిటరీ దుకాణం నిర్వహిస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో దుకాణం మూసివేసి తన ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలోనే ప్రమాదశాత్తు దుకాణంలో షార్ట్‌సర్క్యూట్ సంభవించింది. దుకాణం యజమాని ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫైర్‌ఇంజిన్ వచ్చి మంటలు ఆర్పివేశారు. దుకాణంలో సుమారు నాలుగు లక్షల రూపాయలు నష్టపోయినట్లు బాధితుడు అజయ్ తెలిపారు. సంఘటనకు గల వివరాలను పోలీసులు సేకరించారు.

రాత్రి వేళ ఎక్సైజ్ కార్యాలయానికి తాళం



తాళం వేసి ఉన్న ఎక్సైజ్ స్టేషన్

ఎల్లారెడ్డిపేట, మార్చి 23: సారా, నల్లబెల్లం, మద్యం అక్రమ సరఫరాను నియంత్రించాల్సిన అబ్కారీ శాఖ చీకటి పడితే చాలు కునుకు తీస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ కేంద్రంగా ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్, కోనరావుపేట మండలాల్లో అబ్కారీ నేరాల నియంత్రణను సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అప్రమత్తంగా ఉండాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు రాత్రి వేళ కార్యాలయానికి తాళం వేసి వెళ్లిపోతున్నారని విమర్శలున్నాయి. చీకటి సమయంలో ఏదైనా ఘటన చోటు చేసుకుంటే సమాచారం అందించినా స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నిరంతరం తెరిచి ఉంచాల్సిన ఎక్సైజ్ కార్యాలయం తాళం వేసి ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, ఎక్సైజ్ కార్యాలయం తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా రాత్రి సమయంలో తాళం వేసి ఉండడంపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది కార్యాలయంలో ఉండేలా చూస్తామన్నారు. చీకటి పూట విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేస్తామని వివరించారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

తంగళ్లపల్లి, మార్చి 23 : అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటానని చెప్పి మోసం చేసిందన్నారు. పంట నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. పంట నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ.10 వేలు ప్రభుత్వ పరంగా పరిహారం అందివ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జల్గం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్ కటకం రాజశేఖర్, కొత్త రవి, పొన్నం లక్ష్మణ్ గౌడ్, గోగు తిరుపతి, శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



కవాతులో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్ అధికారులు



వేములవాడ పట్టణంలో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

వేములవాడ, మార్చి 23 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం కేంద్ర, జిల్లా పోలీస్ బలగాలతో కలిసి వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ మూలవాగు వంతెన నుంచి చెక్కపల్లి బస్టాండ్ మీదుగా కోరుట్ల బస్టాండ్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం కలిగేలా జిల్లాలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చెప్పారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటిదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువుల అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లాలో ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా పరిధిలో డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని, రూ.50వేల నగదు కంటే ఎక్కువ తీసుకవెళ్తే సీజ్ చేసి జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అందజేస్తామని పేర్కొన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐలు కరుణాకర్, శ్రీనివాస్, ఎస్ఐలు పృథ్వీధర్ గౌడ్, అంజయ్య, రాజు, జిల్లా పోలీస్ బలగాలు, కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ వద్ద సీఐ తనిఖీలు



వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

రుద్రంగి, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రం శివారులో రాజన్న సిరిసిల్ల-జగిత్యాల జిల్లాల సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు శనివారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆయన వెంట ఎస్సై సిరిసిల్ల అశోక్ ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధన వైపు దృష్టి సారించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ లావణ్య

సిరిసిల్ల రూరల్, మార్చి 23:విద్యార్థులు లక్ష్యసాధనవైపు దృష్టి సారించాలని, అవసరమైన అన్ని మార్గాలను అణ్వేషించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని మహతి మహిళా డిగ్రీకళాశాలలో శనివారం డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టుదలతో శ్రమిస్తే ప్రతి రంగంలోనూ విజయాన్ని సాధించవచ్చన్నారు. రోజుకు రెండు సబ్జెక్టుల వంతున మూడు నుంచి నాలుగు గంటలపాటు చదివి ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో పలు శాఖల్లో ఉద్యోగాల కల్పనకు ప్రకటనలు రానున్న నేపథ్యంలో విద్యార్థులు ఇప్పటి నుంచే లక్ష్యసాధనకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గెంట్యాల భూమేష్ మాట్లాడుతూ పట్టభద్రస్థాయి నుంచి ప్రభుత్వ స్థాయికి ఎదగడానికి అవసరమైన మార్గదర్శనం కోసం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తోట రాజేందర్, లక్ష్మీ, దామెర స్వామి, చిటికెన వేణుగోపాల్, నాగుల శరత్‌కుమార్, లావణ్య పాల్గొన్నారు.

● మహతి మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ట్రెడిషనల్ డే అలంరించింది. భిన్నసంస్కృతులు, సంప్రదాయాలు ఉన్నా దేశంలోని పౌరులందరూ ఒక్కటే అన్న భావనను విద్యార్థుల్లో కలిగించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ భూమేష్ తెలిపారు.

నేడు గౌరవ పూర్ణిమ జయంతి

సిరిసిల్ల రూరల్, మార్చి 23 : తంగళ్లపల్లి మండలం నేరేళ్లలోని ఇస్కాన్ ఫాంలో అదివారం చైతన్య మహాప్రభు గౌరవ పూర్ణిమ జయంతితోపాటు హోలీ వేడుకలను నిర్వహించనున్నట్లు అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం ప్రాణనాథే దాస తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఉదయం 10 గంటలకు మహా అభిషేకాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో మేఘనాథ దాస, రాధాకృష్ణ దాస, అంబదాస, సమంత్‌దాస తదితరులు పాల్గొన్నారు.

అండగా నిలుస్తాం.. ధైర్యంగా ఉండండి

ఎల్లారెడ్డిపేట, మార్చి 23: ఇంటి పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని, ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన చందుపట్ల లక్ష్మారెడ్డి అనే రైతు ఈ నెల 22న రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శనివారం నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని గడ్డం జితేందర్ తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు లక్ష్మారెడ్డి, నర్సయ్య, గౌస్ తదితరులు ఉన్నారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

ఎల్లారెడ్డిపేట, మార్చి 23: కాంగ్రెస్‌లో చేరితే చెప్పుతో కొడుతారంటూ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు సరి కాదని తిమ్మాపూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు బుగ్గ కృష్ణమూర్తి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు గతాన్ని మర్చిపోతున్నారన్నారు. పార్టీ ఫిరాయింపులకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ అని, ఆరు గ్యారెంటీలను చూసి నాయకులు, ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని 14 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు.

కోనరావుపేట పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

కోనరావుపేట, మార్చి 23 : కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ఎన్నారై ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువైన రెండు కంప్యూటర్లు, ప్రింటర్, టేబుల్స్‌ను శనివారం అందజేశారు. ఎంఈవో దూస రఘుపతి, ఆడెపు రాజేశం, శ్రీనివాసరావు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

మానకొండూర్, మార్చి 23: మండలంలోని గట్టుదుద్దెనపల్లి వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన రామకృష్ణ, సుమన్ అనే యువకులు కరీంనగర్‌లోని ఓ షోరూంలో పని చేస్తున్నారు. ప్రతీ రోజు తమ మోటార్‌సైకిల్‌పై ఉప్పల్ నుంచి కరీంనగర్‌కు వచ్చి పని ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుంటారు. అందులో భాగంగా శనివారం పని ముగించుకొని మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా గట్టుదుద్దెనపల్లి వద్ద కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలవగా 108లో హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

ఇల్లంతకుంట, మార్చి 23: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ సూచించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే మిల్లెట్ ఫుడ్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని శారద, అంగన్‌వాడీ టీచర్లు రహీమున్నీసా, ఒగ్గు విజయలక్ష్మి, బైరి అరుణ, కానుపాక బాబాయి పాల్గొన్నారు.

వీర్నపల్లి : పౌష్టికాహారంతో గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికల్లో రక్తహీనత నివారణ సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు లాల్ సింగ్ తండా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, నాగరాణి, వినయకుమారి, ఏఎన్‌ఎంలు మంజుల, ఇందిర, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యాక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సూపర్



గంభీరావుపేటలో..



వీర్నపల్లిలో..

వైజర్లు సంతోషి, పద్మజ, అంగన్‌వాడీ టీచర్లు ప్రశాంతి, సరోజన, మమత, మంజుల, భాగ్యలక్ష్మి, రాధ, పద్మ, శ్వేత, శోభ, రాజమణీ పాల్గొన్నారు.

రుద్రంగి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో సుచరిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత అన్నారు. రుద్రంగి మండలం మానాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. బాలింతల్లో రక్తహీనత తగ్గించేందుకు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు మంజుల, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో హోలీ సంబరాలు

గంభీరావుపేట, మార్చి 23: గంభీరావుపేట మండలం లింగన్నపేట సాయి మోడల్ హై స్కూల్‌లో శనివారం ముందస్తు హోలీ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాదవి, కరస్పాండెంట్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తుగా హోలీ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాడెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, డైరెక్టర్‌లు తిపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

బీర్‌పూర్, మార్చి 23: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మండలంలోని తుంగూర్ గ్రా మంలో శనివారం బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశా న్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మపు రి అర్వింద్ మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీని భారీ మె జార్టీతో విజయం సాధించే దిశగా పనిచేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రా ష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, జిల్లా అధ్యక్షుడు పైడిపెల్లి సత్యనారాయణ, బీర్‌పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎం డబెట్ల అరుణ్, నాయకులు పాత రమేష్, గర్శకుర్తి శిల్ప రమేష్, రమేష్, అజయ్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

ధర్మపురి, మార్చి 23: ధర్మపురి క్షేత్రంలోని శేషప్ప కళావేదికపై హైదరా బాద్‌కు చెందిన నృత్య కిన్నెర డ్యాన్స్ అకాడమీ అండ్ మ్యూజిక్ వారిచే నిర్వ హించబడిన ఉషా గాయత్రి కూచిపూడి నృత్య ప్రదర్శన శనివారం రాత్రి భక్తులను ఆకట్టుకుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక కళాకారుడు గుండి జగదీశ్వర్ భక్తి సంగీతం శ్రోతలను ఆకట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన కాలేజీ ఆఫ్ సైన్స్ ఆర్ట్ మ్యూజిక్ ఎడ్యుకేషన్ వారిచే భక్తి సంగీత విభావరి, కరీంనగర్‌కు చెందిన కళాతపస్వి రతన్‌కుమార్‌చే నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



కండువా కప్పుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల టౌన్/ఎల్లారెడ్డిపేట, మార్చి 23: కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల సభ్యులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ అండగా నిలుస్తోందన్నారు. ప్రజాహిత ప్రభుత్వాన్ని చూసి ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల సభ్యులు, ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు నీరటి భాను, గౌడ సంఘం మండల అధ్యక్షుడు గంట కార్తీక్‌గౌడ్, గన్న శోభ ఆధ్వర్యంలో 20 మంది మహిళలు, ఆయా గ్రామాలకు చెందిన రైతులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, నర్సయ్య, గౌస్, లింగాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, రాజేశం, తిరుపతి, మల్లారెడ్డి, బాబు, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● అధికార పార్టీ కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల చేరికల జోరు కొనసాగు తోంది. శనివారం సిరిసిల్ల పట్టణం శివనగర్‌లోని పార్టీ కార్యాలయంలో తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు చేరారు. కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, పూర్మాణి లింగరెడ్డి, గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, శోభ, సంగీత, కొత్త రవి, పొన్నాల లక్ష్మణ్‌గౌడ్, భూపతిరెడ్డి, బాపురెడ్డి, సలీం, సర్దార్ పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

ముస్తాబాద్, మార్చి 23 : చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాం ఎదుట ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సేవాకార్యక్రమాలకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ సర్పంచుల ఫోరం కన్వీనర్ కలకొండ కిషన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజనేయరావు, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, గజ్జెల రాజు, కొండం రాజిరెడ్డి, కొండల్‌రెడ్డి, రంజాని నరేశ్, తాళ్ల విజయ్, శీల ప్రశాంత్, ట్రాలీ అసోసియేషన్ అధ్యక్షుడు పెంజర్ల బాలెల్లం, ఉపాధ్యక్షుడు పిల్లి స్వామి, కోశాధికారి తలారి చందు, ప్రధాన కారదర్శి తంబల దేవయ్య, ముచ్చర్ల నరేశ్, బండి మల్లేశ్, శీలం దేవయ్య, దబ్బెడ కాజేందర్, పిట్ల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌కు ఘన నివాళి

కోనరావుపేట, మార్చి 23 : కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతిని శనివారం సీఐటీయూ నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బడే స్వామి దాసు, మారుపాక శంకర్, హనుమాన్లు, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా కూలీ హత్య కేసులో పోలీసుల విచారణ

సిరిసిల్ల క్రైం, మార్చి 24: సిరిసిల్ల పట్టణంలోని అనంత్‌నగర్‌లో హత్యకు గురైన వేములవాడ అర్బన్ మండలంలోని కొడుముంజకు చెందిన అలకుంట రమ(41) అనే కూలీ హత్యపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కొడుముంజకు చెందిన రమ రోజూలాగే భవన నిర్మాణ పనులకు వెళ్లేందుకు ఈ నెల 19న ఉదయం సిరిసిల్లకు వెళ్లింది. తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆమె చిన్న కూతురు తల్లికి ఫోన్‌చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. శుక్రవారం సిరిసిల్లలో గుర్తు తెలియని మహిళ హత్య జరిగినట్లు విస్తృత ప్రచారమైంది. అప్పటికే గదిలో లభించిన ఫోన్ ఆధారంగా పోలీసులు రమగా గుర్తించారు. బీహార్‌కు చెందిన అరుగురు కూలీలు సిరిసిల్లకు వలసవచ్చి అనంత్‌నగర్‌లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ భవన నిర్మాణ పనులు చేస్తున్నారు. వారిలో నలుగురు 15 రోజుల క్రితం బీహార్ వెళ్లిపోగా మరో ఇద్దరు కార్మికులు ఆ మహిళా కూలీని ఇంటికి తీసుకెళ్లి మద్యం తాగించినట్లు తెలుస్తోంది. మద్యం మత్తులో ఆమెపై లైంగిక చర్యలకు పాల్పడే క్రమంలో ప్రతిఘటించడంతో హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. హత్యపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సిరిసిల్ల లేబర్ అడ్డాపై ఉండే భవన నిర్మాణ కూలీలను ప్రశ్నించారు. ఆ రోజు ఎవరెవరూ భవన నిర్మాణ పనులకు ఆ కూలీలతో వెళ్లారనేది ఆరా తీశారు. చివరికి ఆ ఇద్దరు కూలీలు ఎవరనేది క్లూ లభించడంతో వారి కోసం అన్వేషణ చేపట్టారు. వారి ఫోన్ ఆధారంగా ఎక్కడ ఉన్నారనేది గుర్తించడంలో నిమగ్నమయ్యారు. హంతకులను త్వరలో పట్టుకుంటామని సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

క్షయ నివారణ అందరి బాధ్యత

జగిత్యాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి నివారణ అందరి బాధ్యత అని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మోతె మాలవాడ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఉప వైద్యాధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, లక్షణాలు ఉన్న వారిని గుర్తించి నివారణకు అన్ని రకాల మందులను ఇచ్చేలా చర్యలు చేపడుతుందని వివరించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రతి నెల పోషణ భత్యం రూ. 500 ఇస్తుందని వివరించారు. జిల్లాలో ప్రతి ఏటా 1,900 కేసులు నమోదు అవుతున్నాయని ఇప్పడి వరకు ఈ ఏడాదిలో 426 కేసులు గుర్తించామన్నారు. అనంతరం క్షయ వ్యాధి నివారణకు కృషి చేసిన ఉత్తమ ఉద్యో గులను సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేసి వ్యాధి నిర్మూలన దినోత్సవ ప్ర తిజ్ఞ నిర్వహించారు. వైద్యాధికారులు గీతిక, శ్రావణి ఉన్నారు.

కొడిమ్యాల : క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని పూడూర్‌లో అవగాహన, వైద్య శిబిరం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవటం, బరువు తగ్గటం లాంటి లక్షణాలు ఉంటే తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురికి పరీక్షలు చేశారు. క్షయవ్యాధికి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి మందులను ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి క్షయ వ్యాధి గ్రస్తునికి పోషణ భత్యం కింద రూ.. 500 రూపాయలు దాతల సహకారంతో పోషణ కిట్లను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పరమేశ్వరీ, సీహెచ్‌వో రాజశేఖర్ పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న మోత్కులకుంట



మోత్కులకుంటలో ఆందోళన చేస్తున్న రైతులు

ముస్తాబాద్, మార్చి 23 : మండలంలోని సేవాలాల్‌తండా పరిధిలో మోత్కులకుంటను రియల్టర్‌లు కబ్జా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. శనివారం కుంట వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోత్కులకుంట గ్రామంతోపాటు, మూగ జీవాలు, పక్షులకు జలవనరుగా ఉందన్నారు. 50 ఏళ్లుగా యాభైయేళ్లుగా తమకు జీవనాధారంగా ఉంటోందన్నారు. ఇటీవల కొంతమంది రియల్టర్‌లు కుంటను కబ్జాకు ప్రయత్నిస్తున్నారని, మట్టిని నింపి లెవెలింగ్ చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను సైతం గ్రామంలో ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో చెరువులపై సేవ్స్ స్వచ్ఛంద సంస్థ నిధులతో చెక్ డ్యాం నిర్మించామన్నారు. మోత్కులకుంట రక్షణకు ఉపాధిహామీలో పనులు చేపట్టామన్నారు. మోత్కుల కుంట సంరక్షణకు అధికారులు చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ క్యాక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం కన్వీనర్ కలకొండ కిషన్‌రావు, మాజీ సర్పంచ్ కట్ట బాపురావు, ఉపసర్పంచ్ మహేశ్, సురేందర్, రవి, రాజు, మల్లేశ్, రైతులు కట్ట రవి, సరోజ, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించిన కేకే మహేందర్ రెడ్డి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో మోత్కులకుంటను పరిశీలించారు. కలెక్టర్‌కు అనురాగ్ జయంతితో ఫోన్‌లో మాట్లాడారు. అక్కడ జరుగుతున్న పరిస్థితిని వివరించారు. రైతులు, గ్రామస్థులు నష్టపోతారని మోత్కుల కుంటను కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పంటనష్టం పరిశీలన

ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు, సేవాలాల్‌తండా, గన్నెవానిపల్లె గ్రామాల్లో వడగండ్లవానతో నష్టపోయిన వరిపంటను కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందని, గత ప్రభుత్వం మాదిరిగా హామీ ఇచ్చి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ప్రతీ ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారాన్ని రైతులకు అందిస్తుందని, కాస్తా సమయం పడుతుందని అన్నారు. రైతులు ధైర్యాన్ని కోల్పోవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రస్తుత సిరిసిల్ల ఎమ్మెల్యే రైతులను పరామర్శించడానికి ఇంతవరకు రాలేదని, కుటుంబ ప్రయోజనం కోసం తప్ప ప్రజాప్రయోజనాలకు పాటుపడడం లేదని అన్నారు. రైతులను ఇంతవరకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, సర్పంచుల ఫోరం కన్వీనర్ కిషన్‌రావు, మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, గజ్జెల రాజు, శీల ప్రశాంత్, రంజాని నరేశ్, తాళ్ల విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి పరామర్శ

ముస్తాబాద్ మండల కేంద్రంలో గాలిదుమారంతో విద్యుత్ స్తంభం కూలిపోగా విద్యుదాఘాతంతో మరణించిన ఎలుసాని ఎల్లయ్య కుటుంబాన్ని నియోజక వర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి